www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 27 జులై 2025

5

కాకినాడ

ఎంపి సానా సతీష్‌బాబు చేయూత

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక జగన్నాధపురంలోని ప్రభుత్వ బిసి కళాశాల బాలికల వసతి గృహానికి రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు తన ఫౌండేషన్ ద్వారా 9 ఫ్యాన్స్ బహుకరించారు. శనివారం ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపి కార్యాలయ ఇన్‌చార్జ్ మేకా లక్ష్మణమూర్తి, నాయకులు న్యూటన్ ఆనంద్ వసతి గృహం వార్డెన్ సరస్వతికి ఫ్యాన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ కోచ్ చార్లీ, రాజశేఖర్, రామశేషాద్రి పాల్గొన్నారు.

హాస్టల్‌కు ఫ్యాన్లు అందజేస్తున్న నిర్వాహకులు

పెట్టుబడుల భారం

- పెరుగుతున్న సాగు వ్యయం
- ధీన స్థితిలో కౌలు రైతులు
- సిసిఆర్‌సి కార్డు నిబంధనతో ఇక్కట్లు
- అందని రాయితీలు, రుణాలు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

కౌలు రైతులను ఏటా కష్టాలు వీడడం లేదు. సెంటు భూమి లేకపోయినా సేద్యాన్ని నమ్ముకుని పంటలను సాగు చేస్తూనే ఉన్నా ఏడాదికాయేడాది పెట్టుబడులు పెరుగుతూనే ఉండడంతో సాగు బహుభారంగా మారింది.

జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది రైతులు ఖరీఫ్ పంటలను సాగు చేయనున్నారు. ఇందులో దాదాపు 2,25,750 ఎకరాల్లో వరిని సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఇప్పటికే పలు చోట్ల పనులు ప్రారంభమయ్యాయి. వర్షాలు లేక, కాలువల ద్వారా సాగునీరు సక్రమంగా అందని పరిస్థితుల్లో ఇబ్బందులు ఉన్నాయి. అయితే జిల్లాలో పంటలను సాగు చేస్తున్న వారిలో 80 శాతం మంది కౌలు రైతులే ఉన్నారు. అంటే జిల్లాలో సుమారు 1.50 లక్షల మంది కౌలు రైతులు ఉన్నట్లు అంచనా.

2019లో గత ప్రభుత్వం తీసుకొచ్చిన కౌలు రైతు చట్టంతో వీరికి అన్యాయం జరుగుతోంది. సిసిఆర్ కార్డు ఉంటేనే ప్రభుత్వం పథకాలు ఇస్తామని చెబుతోంది. ఈ కార్డు ఇవ్వాలంటే భూ యాజమాని సంతకం తప్పనిసరి చేసింది. అనేక చోట్ల యజమానులు ఇందుకు ఒప్పుకోవడం లేదు. దీంతో జిల్లాలో వేలాదిమంది కౌలు రైతులకు అన్యాయం జరుగుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చినా వీరి పరిస్థితుల్లో మార్పులు కనిపించడం లేదు.

ఏటా పెరుగుతున్న పెట్టుబడులు

కౌలు రైతులకు పెట్టుబడి కష్టమొచ్చింది. అటు ప్రభుత్వం నుంచి సాయమందక ఇటు బ్యాంకుల్లో అప్పులు పుట్టక బయట అప్పులు చేసి పెట్టుబడులు పెట్టాల్సి వస్తుందని వాపోతున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెట్టుబడి భారంగా మారింది. 2014 లెక్కల ప్రకారం కేంద్రం నియమించిన ఎంఎస్ స్వామినాథన్ కమిషన్, ఉపేంద్రసింగ్ హుడా కమిషన్, జయతి గోస్ కమిషన్ ఒక సెంటు ధాన్యం పండించడానికి రూ.2 వేలు అవుతుంది. మరో 50 శాతం అదనంగా కలిపి మద్దతు ధర ఇవ్వాలని కమిషన్లు చెప్పినప్పటికీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రానురాను మరింత ఖర్చు పెరుగుతూ వస్తుంది. మరోవైపు యూరియా తప్ప మిగిలిన అన్ని కాంప్లెక్ ఎరువులు, పురుగు మందులు వందకి వంద శాతం పెరిగాయి. కానీ పండించిన పంటలకు రూ.1050 మినహా పెద్దగా ధరలు పెంచడం లేదు. సాగు ఖర్చుల్లో భాగంగా దమ్ము చేయడానికి ట్రాక్టర్ ఖర్చులు ఎకరానికి గతంలో రూ. 2వేలు ఉండేది. ప్రస్తుతం రూ.3,500కి పెరిగింది. కోత మిషన్ ఎకరాకు ప్రస్తుతం రూ.3,200 తీసుకుంటున్నారు. గతంతో పోల్చుకుంటే ఎకరానికి రూ.7 వేలు కూలీ ఖర్చులు పెరిగాయి. దీంతో రైతులు, కౌలు రైతులకు భారీగా పెట్టుబడి ఖర్చులు పెరిగాయి.

నిరాధరణలో కౌలు రైతులు

ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా కౌలు రైతులను పూర్తిగా విస్మరిస్తున్నారు. సిసిఆర్ కార్డుల జారీలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత ప్రభుత్వం విధించిన నిబంధనలనే కూటమి ప్రభుత్వం ఉంచేసింది. కౌలు రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు, పరిహారాలు వీరికి అందడం లేదు.

-ఎం.రాజశేఖర్, ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు

రుణాలు అందడం లేదు

ఏటా పెట్టుబడులు తీవ్రంగా పెరుగుతూ కౌలు రైతులు అప్పులు పాలవుతున్నారు. కౌలు రైతులను ఆదుకుంటున్నామని ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు ఆచరణ అందుకు విరుద్ధంగా ఉంటున్నాయి. బ్యాంకర్లు రుణాలు ఇవ్వడంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు.ఉన్నతాధికారుల ఆదేశాలతో అరకొర మందికే రుణాలు అందుతున్నాయి.

-వి.రాజబాబు, ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి

పెరుగుతున్న పెట్టుబడులు

వ్యవసాయాన్ని నమ్ముకుని సాగు చేస్తున్న కానీ ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందడం లేదు. ఫలితం దక్కేది శూన్యం. అప్పులు చేసి సాగు చేపడుతున్నాం. తిరిగి అప్పులే మిగులుతున్నాయి. ఈ ఖరీఫ్ సీజన్‌లో పెట్టుబడులు అధికంగా పెడుతున్నాం. పెట్టుబడి సాయం అందించాలి.

పితాని శ్రీను, కౌలు రైతు, కాజులూరు

సంఖ్యకు అనుగుణంగా మార్గదర్శకుల ఎంపిక

ప్రజాశక్తి - కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పి.4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు బంగారు కుటుంబాల సంఖ్యకు అనుగుణంగా మార్గదర్శకులను ఎంపిక చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో పి.4, స్వర్ణ ఆంధ్ర - 2047 విజన్ ప్లాన్ వంటి అంశాలపై నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులతో సమావేశం జరిగింది. క్షేత్రస్థాయి అధికారులతోనూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పి4 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. అట్టడుగున ఉన్న కుటుంబాలను పైకి తీసుకురావడం పి.4 ప్రధాన లక్ష్యమన్నారు. జిల్లాలోని బంగారు కుటుంబాల సంఖ్యకు అనుగుణంగా మార్గదర్శకులను ఎంపిక చేయాలన్నారు. స్వర్ణ ఆంధ్ర - 2047 విజన్ ప్లాన్‌కు సంబంధించి యాక్షన్ ప్లాన్‌కు అనుగుణంగా ప్రతి నెల ఇండికేటర్స్ వారిగా ప్రగతిని పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జె.వెంకటరావు, జిల్లా ప్రణాళిక అధికారి పి.త్రీనాథ్, హౌసింగ్ పీడీ ఎస్‌వివి.సత్యనారాయణ, ఆర్‌డిఒలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించాలని ధర్నా

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఉపాధి బకాయి వేతనాలు చెల్లించాలని పటవల పంచాయతీ కొత్తూరు సచివాలయం వద్ద ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం వ్యవసాయ కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేసి రెండు నెలలు గడిచాయని, ఒక్కొక్కరికి పది వారాల బకాయి వేతనాలు రావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిధులు విడుదలలో జాప్యం చేయడం తగదన్నారు. రాఘవేంద్రపురం, కొత్తూరు గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం, స్మశాన స్థలం, విద్యుత్తు లైట్లు సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దోనం వెంకటేశ్వర్లు, మచ్చ వెంకటరమణ, దోణం సునీత, వాసంశెట్టి ప్రభావతి, బొడ్డు నాగమణి, తాడి మహాలక్ష్మి, అదృష్టదీపుడు, యాసారపు మరియమ్మ, రాయుడు దుర్గభవాని, మాలయ్య పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ఉపాధి హామీ కూలీలు

మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని 7వ అదనపు జిల్లా జడ్జి జి.చంద్ర మౌళీశ్వరి అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ ఆవరణలోని మెప్మా కార్యాలయంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ ఎస్‌కె.వల్లిబాబు అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, మహిళల అక్రమ రవాణాపై అవగాహన పెంచుకోవాలన్నారు. బాల్య వివాహాల రహిత సమాజ నిర్మాణానికి మహిళలు కృషి చేయాలన్నారు. మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన మెప్మా వస్తు విక్రయ సాలను ఆమె ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో సిఐ విజయశంకర్, ఎస్ఐ వి.మౌనిక, మున్సిపల్ మేనేజర్ జ్యోతిరాణి, ప్యానల్ లాయర్లు వేదుల సుబ్రహ్మణ్యం, మడికి రాంబాబు, అత్తిలి ప్రభూజి, ఎస్.విశాలాక్షి, కందుల వెంకటచలం, పలివెల చిన్న చంటి, గణేష్, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జ్ చంద్రమౌళీశ్వరి

పంపా ఆయకట్టుకు సాగునీరు విడుదల

ప్రజాశక్తి - శంఖవరం

ఖరీఫ్ సాగులో భాగంగా పంపా ఆయకట్టుకు శనివారం పంపా రిజర్వాయర్ జలాలను ఇరిగేషన్ అధికారులు విడుదల చేశారు. పంపా కెనాల్ వద్ద టిడిపి సీనియర్ నేత యనమల రాజేష్ టెంకాయ కొట్టి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఇఇ శేషగిరిరావు మాట్లాడుతూ రైతులకు నారు మల్లు వేసుకునేందుకు 40 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. డిమాండ్‌ను బట్టి వంద క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేసేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంపా ఆయకట్టు ఛైర్మన్ చందు, ఇరిగేషన్ అధికారులు సంతోష్, పద్మజ, శ్రీదేవి, టిడిపి నాయకులు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

రద్దు చేసిన వితంతు పింఛన్లకు నిధులు

ప్రజాశక్తి - శంఖవరం

గత ప్రభుత్వం నిర్వాకం వల్ల రద్దు చేసిన 1,25,000 వితంతు పింఛన్లను కూటమి ప్రభుత్వం పునరుద్ధరణ చేసి నిధులు మంజూరు చేసిందని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు శనివారం అన్నవరం గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభతో కలిసి మంత్రి పాల్గొన్నారు. వెలంపేటలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం పనితీరుపై ఆరా తీశారు. సుపరిపాలనకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. అనంతరం హరిహర కన్వర్షన్ హాల్లో ఎంఎల్ఎ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రాక్షస పాలనను గద్దె దించి అభివృద్ధి, సంక్షేమ కూటమి ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారని అన్నారు. ఏడాది పాలనలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తుంటే జగన్ రెడ్డికి భయం ఏర్పడి రాష్ట్రంలో అలజడలు సృష్టిస్తున్నారని అన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్రమంతా చేయవచ్చునని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు రావడానికి భయపడుతున్నారని, సిఎం చంద్రబాబు భరోసాతో రావడానికి చొరవ చూపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

ఆశా వర్కర్ల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఆశ వర్కర్ల సంఘం మండల నూతన కమిటీ ఎన్నికైంది. శనివారం స్థానిక ముప్పారపు అచ్చియమ్మ కల్యాణ మండపంలో మండల మహాసభ జరిగింది. ఈ సభలో మండల ఆశ వర్కర్ల యూనియన్ అధ్యక్షులుగా ఎం.ఆశా జ్యోతి, కార్యదర్శిగా ఎం.లక్ష్మి, కోశాధికారిగా ఆర్.రత్నం, కమిటీ సభ్యులుగా ఎన్.భోగమ్మ, ఇవివివి.పద్మావతి, జి.మంగారత్నం, డి.సువర్ణ, కె.పాపారత్నం, జి.రజిని, పి.కాశీరత్నం, ఎం.జయ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.నాగేశ్వరరావు, కెవివి.సత్యనారాయణ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి సిహెచ్.సాంబశివకుమార్, జిల్లా రైతు సంఘం కార్యదర్శి గుర్రాల అప్పారెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికైన నూతన కమిటీ ప్రతినిధులు

రహదారులు, వంతెనలు నిర్మించాలని రాస్తారోకో

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలో శిథిలమైన రహదారులు, వంతెనలను నిర్మించాలంటూ అఖిలపక్షం ఆధ్వర్యంలో కాజులూరు గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు. గొల్లపాలెం నుంచి కుయ్యేరు రహదారి, అండ్రంగి డ్రెయిన్‌పై ఉన్న వంతెన, చేదువాడ వంతెన వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. మండలంలోని లింకు రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, రాజబాబు మాట్లాడారు. ఆరు సంవత్సరాల క్రితం గొల్లపాలెం కుయ్యేరు రహదారి శిథిలమైందని, రెండు వంతెనలు శిథిలావ్యాస్థకు చేరినా గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు.

అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో చేస్తున్న ప్రజలు

కనీసం కూటమి ప్రభుత్వమైనా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఆయన పనులను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడు ఈశ్వరరావు, జనసేన నాయకులు కమిడి వీర బాబు, నామా సతీష్, బండారు బూరయ్య, యాళ్ల నరసింహమూర్తి, కడలి రాంపండు, షాజహాన్, మేడిశెట్టి రాంబాబు, భూ చక్రం పాల్గొన్నారు.

'మెడ్వే సంజీవి'లో సి- ఆర్మ్ పరికరం ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక మెడ్ వే సంజీవి హాస్పిటల్‌లో అత్యాధునిక సి - ఆర్మ్ పరికరంతో పాటు ఆధునికీకరించిన ఆపరేషన్ థియేటర్‌ను శనివారం మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నెక్కంటి సూర్యప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో శస్త్ర చికిత్సలు ఖచ్చితంగా, వేగంగా, సురక్షితంగా చేయాల్సి వస్తుందన్నారు. తమ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన సి-ఆర్మ్ పరికరం ద్వారా ఇది సాధ్యమవుతోందన్నారు. తక్కువ రేడియేషన్, ఎక్కువ ఖచ్చితత్వం శస్త్రచికిత్స సమయంలో డాక్టర్లకు స్పష్టమైన మార్గదర్శనం అనేది ఈ అత్యాధునిక పరికరం ద్వారా సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ హెడ్ డాక్టర్ దినేష్, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



సి-ఆర్మ్ పరికరాన్ని ప్రారంభిస్తున్న వైద్యులు



ప్రమాణస్వీకారం చేస్తున్న త్రీ మ్యాన్ కమిటీ సభ్యులు

పిఎసిఎస్ ఛైర్మన్‌గా బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని ఉండూరు పిఎసిఎస్ ఛైర్మన్‌గా బత్తుల వెంకటరమణమూర్తి, డైరెక్టర్లుగా వివివి.సత్యనారాయణ, మేడిద సుజాత ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం పిఎసిఎస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఛైర్మన్ వెంకటరమణమూర్తిని పలువురు అభినందించి, పూల మాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటరమణమూర్తి మాట్లాడుతూ పిఎసిఎస్ ఛైర్మన్‌గా తనకు అవకాశం కల్పించిన ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి, టిడిపి యువ నాయకుడు నిమ్మకాయల రంగనాగ్‌లకు కృతజ్ఞతలు చెప్పారు.

కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేత

ప్రజాశక్తి - పిఠాపురం

అసంఘటిత కార్మికులకు ఈ-శ్రమ గుర్తింపు కార్డులను 12వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి అందజేశారు. శనివారం స్థానిక కోర్టుల ఆవరణలో అసంఘటిత కార్మికులకు కార్మిక శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అసంఘటిత కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్య క్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం.బాబు, కార్మిక శాఖ అధికారి సతీష్‌కుమార్, బార్ అధ్యక్షులు మేరుగ రాజారావు, ఎపిపి బత్తిన లక్ష్మణదొర పాల్గొన్నారు.

సమస్యలకు తక్షణ పరిష్కారం

ప్రజాశక్తి - జగ్గంపేట

ప్రజా దర్బార్‌లో సమస్యలకు తక్షణ పరిష్కారం చేస్తున్నట్లు ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్‌ను నిర్వహించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు తమ సమస్యలను ఎంఎల్ఎకు వివరించారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సత్వరమే పరిష్కారం చేయాలని ఆదేశించారు.

యువత సన్మార్గంలో నడుచుకోవాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

యువత సన్మార్గంలో నడుచుకోవాలని ప్రత్తిపాడు కోర్ట్ న్యాయమూర్తి లంక గోపీనాథ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత ర్యాగింగ్, లైంగిక వేధింపులు, మత్తు పదార్థాల రవాణా, డ్రైవింగ్ లైసెన్స్ మొదలైన అంశాల్లో జరిగే ఇబ్బందులపై గల చట్టాలను తెలుసుకోవాలన్నారు. ఇటీవల ఈజీ మనీకి అలవాటు పడి యువత చెడు మార్గాలకు ఆకర్షితులవు తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎన్.రామలింగేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు, ప్యానల్ అడ్వకేట్స్ పాల్గొన్నారు.

కేశవ స్వామికి వెండి కవచం బహూకరణ

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని కోలంక గ్రామంలోని లక్ష్మీ కేశవస్వామికి క్షత్రియ పరిషత్ సభ్యులు వెండి కవచాన్ని శనివారం బహుకరించారు. రూ.7 లక్షలు విలువచేసే వెండి కవచాన్ని ఆలయ అర్చకులు ఖండవల్లి శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో దంతులూరి వెంకటవిజయగోపాలకృష్ణంరాజు, కృష్ణవేణి దంపతులు ఆలయ అర్చకులకు అందించారు. దంతులూరి కుటుంబీకులు సాధుకృష్ణవర్మ, వెంకట సత్యనారాయణరాజు, వెంకట నరసింహారాజు, విశ్వనాథ వెంకటకేశవరాజు, కృష్ణవర్మ, వెంకట రాఘవరాజు, సుబ్బరాజు, వెంకట తిరుపతిరాజు ఆర్థిక సహకారంతో ఈ కవచాన్ని అందించినట్లు దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ పరిషత్ సభ్యులు దంతులూరి నరసింహారాజు, దాట్ల బుచ్చిబాబు, దంతులూరి వంశీ పాల్గొన్నారు.

వల్లభునికి రూ.1.8 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతిలో ఉన్న శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు వివిధ రూపాల్లో రూ.1.8 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,04,420, అన్నదాన విరాళాల ద్వారా రూ.56,716, కేశఖండన ద్వారా రూ.6,520, తులాభారం ద్వారా రూ.400, లడ్డు ప్రసాదం ద్వారా రూ.20,805 వెరసి రూ.1,88,861 ఆదాయం సమకూరింది. యాత్రికులకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన సత్యదేవుని ఆవిర్భావ వేడుక

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో స్వామివారి 135వ ఆవిర్భావ వేడుక శనివారం ఘనంగా ముగిసింది. దేవస్థానం ఛైర్మన్ ఐవి.రోహిత్, ఇఒ వీర్ల సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. ఈ సందర్భంగా పండితులందరికీ నగదు, పట్టు వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కేశవ స్వామికి వెండి కవచం బహూకరణ

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని కోలంక గ్రామంలోని లక్ష్మీ కేశవస్వామికి క్షత్రియ పరిషత్ సభ్యులు వెండి కవచాన్ని శనివారం బహుకరించారు. రూ.7 లక్షలు విలువచేసే వెండి కవచాన్ని ఆలయ అర్చకులు ఖండవల్లి శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో దంతులూరి వెంకటవిజయగోపాలకృష్ణంరాజు, కృష్ణవేణి దంపతులు ఆలయ అర్చకులకు అందించారు. దంతులూరి కుటుంబీకులు సాధుకృష్ణవర్మ, వెంకట సత్యనారాయణరాజు, వెంకట నరసింహారాజు, విశ్వనాథ వెంకటకేశవరాజు, కృష్ణవర్మ, వెంకట రాఘవరాజు, సుబ్బరాజు, వెంకట తిరుపతిరాజు ఆర్థిక సహకారంతో ఈ కవచాన్ని అందించినట్లు దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ పరిషత్ సభ్యులు దంతులూరి నరసింహారాజు, దాట్ల బుచ్చిబాబు, దంతులూరి వంశీ పాల్గొన్నారు.

నేటి నుంచి సోషల్ ఆడిట్

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఉపాధి హామీ చట్టంలో చేసిన పనుల నాణ్యత, పారదర్శకతపై ఆదివారం నుంచి గ్రామాల వారి సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కె.సత్యనారాయణ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎపిఒ ఎస్.తేజస్వి అధ్యక్షతన సోషల్ ఆడిట్ సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 18వ విడత సోషల్ ఆడిట్లో ఉపాధి హామీ పనులతో పాటు, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పనులను ఆడిట్ బృందాలు తనిఖీలు చేసి రికార్డులను పరిశీలిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి సిహెచ్.నాగ సత్యనారాయణ, ఇంజనీరింగ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

28న పాడా కార్యాలయంలో పిజిఆర్ఎస్

ప్రజాశక్తి - పిఠాపురం

ఈ నెల 28వ తేదీన స్థానిక పాడా కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం యథావిధిగా జరుగుతుందని పాడా పీడీ సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తామని తెలిపారు. నియోజకవర్గానికి సంబంధించిన డివిజనల్, మండల స్థాయి అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు.

కార్టూ'నిజం'

ప్రోత్సహకాలను పొందేందుకు కృషిచేస్తాను ఓ నెలరోజులు సెలవు ఇప్పించండి సార్...!



పిల్లలను కనే వారికి ప్రోత్సాహకాలు

ప్రత్యామ్నాయ ఉపాధి కోసం కృషి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మత్స్యకారులు ప్రత్యా మ్నాయ ఉపాధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని జనసేన నియోజ కవర్గ ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక సురక్ష ప్యాలెస్‌లో తొండంగి, యు.కొత్తపల్లి మండలాలకు చెందిన 60 మంది మత్స్యకారులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య కారులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జిల్లాలో అమీనా బాద్, గోర్సపాలెం ప్రాంతాలను సముద్ర నాచు పెంపకానికి అనువైన విగా గుర్తించడం జరిగిందని వివరించారు. ఈ కార్య క్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు, ఇతర అధికారులు అంజలి, కె.కరుణాకర్‌రావు, లావణ్య, హర్ష ఎఫ్‌డిఒ కె.రామకృష్ణ, ఉమామహేశ్వరరావు, జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాస్, గోదావరి డెల్టా ఛైర్మన్ ఎం.సునీల్‌కుమార్, ఎఎంసి డైరెక్టర్ వాకపల్లి సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

రహదారి పరిశీలన

ప్రజాశక్తి - గొల్లప్రోలు

నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ ఆదేశాలతో మండలంలోని చేబ్రోలులోని ఇబిసి కాలనీలో రోడ్డును పంచాయతీ కార్యదర్శి రాజు, ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు. ఇబిసి కాలనీ గరువు ఏరియాలో రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు పద్మశాలి వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సూరిశెట్టి జైకృష్ణను కోరారు. దీంతో ఆయన దృష్టికి తీసుకెళ్లారు. శనివారం అధికారులు స్థానికులతో కలిసి రోడ్డును పరిశీలించారు.

మడ అడవులను పరిరక్షించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి బయోడైవర్సిటీ కేంద్రం వద్ద అంతర్జాతీయ మడ అడవుల పరిరక్షణ దినోత్సవా

ప్రజాశక్తి
www.prajasakti.com

న్యాయం జరిగేనా..?

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కాకినాడకు చెందిన దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్య కేసులో కీలక కదలిక వచ్చింది. ఎంఎల్‌సి అనంత సత్యఉదయ్‌భాస్కర్‌(అనంతబాబు) మాజీ డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంను హత్య చేసి మృతదేహాన్ని డోర డెలివరీ చేసిన విషయం విదితమే. ఈ కేసులో అనంతబాబు ప్రస్తుతం బెయిల్‌పై బయట ఉన్నారు. ఈ హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమైంది. రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘాలు ఆందోళనలకు దిగాయి. ఎట్టకేలకే దిగొచ్చిన అప్పటి వైసిపి సర్కారు ఎంఎల్‌సి అనంతబాబును అరెస్టు చేయించింది. పోలీసులపై ఒత్తిళ్లతో కేసులో కీలక సాక్ష్యాలను కనుమరుగు చేశారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. అనంతబాబుకు వైసిపి సర్కారు అనుకూలంగా వ్యవహరిస్తుందనే విమర్శలు సైతం ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల రావడం, అనంతరం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడం వంటి మార్పులు చోటు చేసుకున్నాయి. కేసును కూటమి ప్రభుత్వం తిరిగి విచారించేందుకు కోర్టును ఆశ్రయించింది. కేసు తదుపరి విచారణను అనుమతిస్తూ 90 రోజుల్లో అనుబంధ అభియోగపత్రం దాఖలు చేయాలని రాజమహేంద్రవరం ఎస్‌సి, ఎస్‌టి కోర్టు న్యాయమూర్తి ఆదేశాలించారు. దీంతో కేసులో కదలిక వచ్చింది. ఈ సారైనా బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని, నిందితుల్ని కఠినంగ శిక్షించాలని పలువురు కోరుకుంటున్నారు. ఇదిలా ఉండగా మిథున్ రెడ్డి రిమాండ్ నేపథ్యంలో రాజకీయాలకు మళ్లీ సెంట్రల్ జైలు కేంద్రమైంది. ములాఖత్‌లతో సెంట్రల్ జైలు వద్ద నాయకుల హడావుడి ఎక్కువైంది. మిథున్‌రెడ్డి అరెస్టుపై విమర్శలు, ప్రతివిమర్శలతో నాయకులు పోటాపోటీగా ప్రెస్‌మీట్‌లు నిర్వహిస్తున్నారు.

ఒక వైపు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మరోవైపు గోదావరి వరద తోడవటంతో పరివాహక ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కొన్ని రోజులుగా ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతో పాటు జిల్లాలోనూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వరద ఉధృతి క్రమంగా పెరుగు తోంది. గడిచిన పది రోజుల్లో తగ్గుతూ.. పెరుగుతూ దోబూచు లాడుతోంది. తాజాగా ధవళేశ్వరం లోని సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్దకు 4.94 లక్షల నీరు చేరింది. ఎగువ నుంచి వస్తున్న వరదను అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లోని లంక గ్రామాల్లో నివసించే ప్రజలు బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. ఖరీఫ్ సాగు ప్రారంభం లోనే అధికంగా వర్షాలు కురవడంతో నారు మడులు ముంపునకు గురవుతున్నాయి. కాల్వల ఆధునికీకరణ చేపట్టకపోవడంతో వర్షపు నీరు దిగువకు వెళ్లే పరిస్థితి లేదు. దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు.

ముంపుతో రైతన్న దిగాలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల కారణంగా నారుమడులు ముంపునకు గురవటంతో రైతులలో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఏడాది సకాలంలో సాగు ప్రారంభించిన విషయం విధితమే. గోదావరి వరదలతో పాటు, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాల్వలు, వాగులు పొంగి పొర్లుతున్నాయి. తూర్పు గోదావరి జిల్లాలో ఎర్రకాలువ ఉధృతంగా ప్రవహించడంతో పరివాహ ప్రాంత ప్రజలకు కంటిమీద కునుకు కరువైంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్ష ఎకరాలకు పైగా నాట్లు ముంపునకు గురయ్యాయి. గత ప్రభుత్వం కాల్వలు పూడిక తీయకపోవడంతో వ్యవసాయ భూముల్లో నీరు నిలిచిపోతోంది. పొలాల్లో నిలిచిన నీటిని దిగువకు తరలించేందుకు రైతులకు వ్యయ ప్రయాసలు తప్పడం లేదు. ప్రభుత్వం సకాలంలో స్పందించి పంట నష్టం అందిస్తే కాస్తంత ఊరట లభిస్తుందని రైతులు కోరుతున్నారు. నూతన ప్రభుత్వ మైనా కాల్వల పూడిక తీతతో పాటు ఆధునికీకరణ వైపు అడుగులు వేయాలని రైతన్నలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అస్తవ్యస్తంగా పారిశుధ్యం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పల్లెలతో పాటు పట్టణాలలోనూ పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ప్రజారోగ్య విభాగలంలో కార్మికుల కొరత వెంటాడుతోంది. తాజాగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పల్లెలు, పట్టణాలు చిత్తడిగా మారుతున్నాయి. శివారు ప్రాంతాలు దోమలకు ఆవాస కేంద్రాలుగామారుతున్నాయి.ఈ నేపథ్యంలో విష జ్వరాలు విజృంభించే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

హామీల అమలుకు ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. శనివారం మండలంలోని జి.వేమవరంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి గత ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలందరికీ ఉచిత బస్ హామీని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సూరిబాబు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో విజృంభిస్తున్న విషజ్వరాలు

ప్రజాశక్తి - రౌతులపూడి

గ్రామాల్లో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. మండలంలోని ములగపూడి, రౌతులపూడి, ఎ.మల్లవరం సబ్ ప్లాన్ ఏజెన్సీ గ్రామాలైన రాఘవపట్నం, మాతయ్యపేట, బలరామపురం గ్రామాల్లో వైరల్ జ్వరాలతో పాటు డెంగీ, టైఫాయిడ్ వంటి జ్వరాలతో ప్రజలు సతమతం అవుతున్నారు. జ్వరంతోపాటు కీళ్ల నొప్పులు తదితర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. డెంగీ జ్వరం కారణంగా తెల్ల రక్త కణాలు తగ్గిపోవడంతో మరింత ఆందోళన చెందుతున్నారు. రౌతులపూడి ప్రభుత్వాసుపత్రిలో 30 పడకలే ఉండడంతో వైద్య సేవల కోసం వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 30 పడకల నుంచి 50 పడకల ఆసుపత్రిగా మార్పు చేయాలని కోరుతున్నా పాలకుల్లో చలనం ఉండటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిలో పూర్తిస్థాయి రక్త పరీక్షలు అందుబాటులో లేకపోవడంతో రోగులు ప్రయివేట్ ల్యాబ్‌లను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వాసుపత్రిలో పడకలు లేకపోవడంతో రోగులకు ప్రయివేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. దీంతో ప్రయివేటు ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి.

ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

వసతి ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - సామర్లకోట

ఈనెల 29వ తేదీ నుంచి కాకినాడలో నిర్వహించే జాతీయస్థాయి హాకీ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు సామర్లకోటలో ఏర్పాటు చేయనున్న వసతి ఏర్పాట్లును కాకినాడ ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు పరిశీలించారు. శనివారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో వసతి ఏర్పాట్లుపై సమీక్షించారు. విస్తరణ శిక్షణ కేంద్రం, రెవెన్యూ సర్వే అకాడమి, టిటిడిసి శిక్షణా కేంద్రంలో సుమారు 200 మంది క్రీడాకారులకు వసతి సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన

ప్రజాశక్తి - కరప

మండలంలోని అరుట్లకట్ట గ్రామంలో తడి పొడి చెత్త సేకరణపై ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. పారిశుధ్య కార్మికులు తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి చెత్త నుంచి సంపద కేంద్రాలకు తరలించారు. ఐవిఆర్‌ఎస్ కాల్స్‌పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అరట్ల కట్ట గ్రామాన్ని చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంజీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక శ్రీరామ్ నగర్లో ఒక మహిళ నిర్వహిస్తున్న వ్యభిచార గహంపై శనివారం పోలీసులు దాడి చేసి ముగ్గురిని అరెస్టు చేసినట్లు సిఐ వైఅర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. శ్రీరామ్ నగర్‌లో జి.కాంతం అనే మహిళ వ్యభిచార గృహం నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో వారెంట్‌తో తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో బాధితురాలు, ఇద్దరు విటులు, వ్యభిచారం నిర్వహించే కాంతంను పట్టుకోవడం జరిగిందన్నారు. బాధితురాలిని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సమక్షంలో వారి బంధువులకు అప్పగించినట్లు తెలిపారు. మిగిలిన ముగ్గురుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో ఎస్‌ఐ రఘునాథరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గోదావరిలో గల్లంతైన యువకుని మృతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలం సుందరపల్లి గ్రామంలో గోదావరి ఏటుగట్టు వద్ద గల్లంతైన యువకుడు భీమక్రోసుపాలెం కలిదిండి చంద్రశేఖర్ (27) మృతదేహం యానాం బీచ్ వద్ద లభ్యమైందని కె.గంగవరం ఎస్‌ఐ జానీ భాష తెలిపారు. యువకుని మృతదేహాన్ని యానం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

టిడ్‌కో కాలనీలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక ఉప్పవారి సత్రం వద్ద గల టిడ్కో గృహ సముదాయంలో మున్సిపల్, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్పకు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆ ప్రాంత ప్రజలు సముదాయంలో నెలకొన్న సమస్యలను వివరించారు. ఈ నేపథ్యంలో అధికారులు సముదాయాల్లో పెరుకుపోయిన చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించారు. వాటర్ ట్యాంకును శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, మున్సిపల్ కౌన్సిలర్ బలుసు శ్రీనివాసు, మాజీ కౌన్సిలర్ పితాని సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సముద్ర కోత నివారణకు చర్యలు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

కూటమి ప్రభుత్వంతోనే సముద్రపు కోత నివారణ చర్యలు జరుగుతాయని పిఠాపురం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ ఎస్‌విఎస్‌ఎన్.వర్మ అన్నారు. శనివారం మాయాపట్నం, సూరాడిపేట, జగ్గరాజుపేట గ్రామాల్లో ఆయన పర్యటించారు. సముద్ర అలల తాకిడికి గృహాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018లో సిఎం చంద్రబాబు సమక్షంలో విపత్తుల విభాగానికి ప్రతిపాదనలు పెట్టామని అన్నారు. వైసిపి పాలనలో పాత నివారణ చర్యలను పక్కన పెట్టిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం హామీ మేరకు గట్టు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో మండల టిడిపి అధ్యక్షుడు అనిశెట్టి సత్యానందరెడ్డి, నాయకులు సురాడ రాజు, మెరుగు భూషణం, అప్పన్న, రాచపల్లి సనపయ్య, సానా రాంబాబు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించేలా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి.శ్రీనివాస్ సూచించారు. శనివారం స్థానిక వ్యవసాయ పరిశోధన కేంద్రంలో వివిఎ, విహెచ్‌ఎలకు జరుగుతున్న శిక్షణా శిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట పట్టణం, పెన్షన్ లైన్, డోర్ నెం. 1-2-1 కు చెందిన అనసూరి శ్రీనివాసరావు గారి కుమారుడు అనసూరి రవితేజ చెందిన కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట మున్సిపాల్టీ తాలూకు డోర్ నెం. 1-2-1 సమీపంలో సర్వే నెం. 554లో గల చ।గ।లు 62 ఖాళీ స్థలం నా పేరు మీద రిజిష్టరు కాబడిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం. 3657/1997, ది. 24-7-2025వ తేదీన సామర్లకోట నుండి పెద్దాపురం ద్విచక్ర వాహనంపై వెడుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల క్రింది చిరునామాకు అందచేయమని కోరుతున్నాను.

అనసూరి రవితేజ
S/o. శ్రీనివాసరావు, డోర్ నెం.1-2-1
పెన్షన్ లైన్, సామర్లకోట, సామర్లకోట మండలం
కాకినాడ జిల్లా, సెల్: 9398188179

బహిరంగ ప్రకటన

కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, పిఠాపురం పట్టణం, పల్లపువీధి, డోర్ నెం. 7-1-63 కు చెందిన జ్యోతుల దుర్గారావు గారి కుమారుడు జ్యోతుల శివకుమార్‌కు చెందిన కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం పిఠాపురం మున్సిపాల్టీ తాలూకు డోర్ నెం. 7-1-63 సమీపంలో గల చ।గ।లు 69లు బంగాళా పెంకుటిల్లు నా పేరు మీద రిజిష్టరు కాబడిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం. 1842/1977, ది. 24-7-2025వ తేదీన పిఠాపురం నుండి కాకినాడ ద్విచక్ర వాహనంపై వెడుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల క్రింది చిరునామాకు అందచేయమని కోరుతున్నాను.

జ్యోతుల శివకుమార్
S/o. దుర్గారావు, డోర్ నెం. 7-1-63
పిఠాపురం, పిఠాపురం మండలం
కాకినాడ జిల్లా, సెల్: 9705564646

10వ తరగతి మార్కులిస్టు పడిపోయినది

తూర్పుగోదావరి జిల్లా, నిడదవోలు మండలం, కొరుపల్లి గ్రామానికి చెందిన కాయల జ్యోత్స్న, తండ్రి: శ్రీను అను నేను నా యొక్క **పదవ తరగతి మార్కుల లిస్టు నెంబరు 2110105474** కలదు. నేను మా గ్రామం నుండి జిరాక్స్ తీసుకొనుటకు నిడదవోలు వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. దొరికినవారు ఈ అడ్రసుకు, ఫోన్ నెంబరుకు తెలియచేయగలరు.

కాయల జ్యోత్స్న
తండ్రి: శ్రీను, డో.నెం. 2-57/1
కొరుపల్లి గ్రామం, నిడదవోలు మండలం
తూ।గో।జిల్లా, సెల్: 8121626932

PUBLIC NOTICE

Notice is hereby given on behalf of **CHAGANTI SRI DURGA ILISHA**, daughter of Sri Chaganti Venkata Raju and Smt. Chaganti Naga Satya Manikyamba, born on 27 September 2009, and a student of St. Joseph's Convent School, Kakinada (School Code: AP024), that the Pass Certificate cum Statement of Marks issued by the Council for the Indian School Certificate Examinations, New Delhi (Certificate No. TY 40009432; Index No.1255186/004 010405; Unique ID 8538276), for the Indian Certificate of Secondary Education (Class-X) Examination, Year 2025, contains the following in advertent errors:

1. Mother's Name: Recorded as **Changanti Manikyamba** (omitting Naga Satya)
2. Father's Name: Recorded as **Changanti Venkata Raju** (with an extra"n" prefixed to the surname)

The correct particulars as per the Candidate's Birth Certificate, are:

- Mother's Name: **Chaganti Naga Satya Manikyamba**
- Father's Name: **Chaganti Venkata Raju**

All concerned authorities-CISCE, New Delhi, and St. Joseph's Convent School, Kakinada (AP024) are here by requested to correct the above entries in the Candidate's Pass Certificate cum Statement of Marks and any other related academic records.

Furthermore, Sri Chaganti Venkata Raju and Smt. Chaganti Naga Satya Manikyamba unconditionally indemnify and hold harmless CISCE, New Delhi, and St. Joseph's Convent School, Kakinada (AP024), along with their officers, agents, and representatives, from and against any claim, demand, liability, loss, damage, cost, or expense (including reasonable legal fees) arising from any third-party challenge or dispute in respect of these corrections.

Any person having any objection to the proposed corrections must submit such objection in writing to the undersigned within seven (7) days from the date of publication of this Notice. In the absence of any objections received within the stipulated period, the corrections will be carried out, and no objections shall be entertained thereafter.

B.V.S.R.K.V.HANUMANTHA RAO
CH.S.PARVATEESWARA RAO, Advocates
D.No.53-4-3, Athotavari Street
Jagannaickpur, Kakinada - 533 002
Kakinada Cell: 9440148233, 9959685867
Dt.26-07-2025

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA
E.P.No.9/2025 in O.S. No.84/2010

Between:
Kovvuri Ramachandra Reddi ...DHr
and
Polisetti Vasubabu (died) and others ...JDRs

To:
JDr2: Polisetti Venkata Padmavathi, W/o. Vasubabu, Housewife, R/o. D.No. 16-33-17, 1st Street, Sambamurthy Nagar, Kakinada.

JDr3: Polisetti Venkata Satish, S/o. Vasubabu, Business, R/o. D.No.16-33-17, 1st Street, Sambamurthy Nagar, Kakinada.

పై నెంబరు అమలుగ్రంథములో 2వ మరియు 3వ JDRs అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. **11-08-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని।లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై అమలుగ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
V.N.V.V.శ్రీరామమూర్తి
అడ్వకేట్, కాకినాడ, సెల్: 98488 20708

IN THE HON'BLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A.476/2018 in O.S.253/2018

Between:
Sri Nammi Srinivasa Rao ...Petitioner/Plaintiff
And:
Sri Peela Ramu Naidu & 5 others ...Respondents/Defendants

NOTICE

To,
R-6: Smt. Badireddi Bhargavi,
D/o. Late G. Rama Krishna,
R/at D.No.4-111/3B,
Srinivasa Nagar,
Near Water Tank,
Vakalapudi Panchayat,
Kakinada-533009, Kakinada Dist.

Please take notice that the above named petitioner/plaintiff filed the above I.A. against you and others for grant ad interim Injunction and for other reliefs and in the above I.A. though the notices were sent many a time to you through Court, but you intentionally avoided to receive the same and the Hon'ble Court was pleased to issue summons through this publication. Therefore, please take notice that the above matter stands posted to **12-08-2025** for your appearance either in person or through your counsel on that day at about **10:30 A.M**. in the above stated Hon'ble Court, failing which the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)
CH. SUSEELA DEVI
Advocate, Visakhapatnam.
Cell: 96030 52257.

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.44/2016
O.S.No.129/2015

Between:-
తోట భారత స్వరాజ్యలక్ష్మి ...DHR
And
పెద్దిరెడ్డి సరోజిని W/o. కృష్ణకుమార్,60 సం।లు, D.No.1-63,మురమళ్ల, ఐ.పోలవరం మండలం. ...JDR

పై నెంబరు E.Pలో పై DHR,JDR పైన దావా చేసి డిక్రి పొంది యీ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలంనకు తీసుకొనివచ్చున్నారు. సదరు వేలం **తేది.11-08-2025**కి వాయిదా అయి ఉన్నది. వేలం **ఉదయం 10.30** గంటలనుండి పై కోర్టు వారి ఎదుట జరుగును. పాట పాడుకోదలచిన వారు పాటలో పాల్గొని పాటపాడుకోవచ్చును. మిగతా వివరములు కొరకు శ్రీ కోర్టు వారి నజరత్ ఆఫీసు నందు వివరములు అడిగి తెలుసుకోవలెను.

SCHEDULE
East Godavari District, I. Polavaram SRO, Muramalla Grampanchayat,Muramalla village, Zeroiti Dry, R.S.No.63-3- 289 sq. yards of site with RCC building therein bearing D.No.1-66 bounded by
East :- Site of Kunchanapalli Ankalu and others - 83'
South:- Site of Kunchanapalli Krishna - 32'
West :- Site of Kunchapalli Venkanna and Ramakrishna - 70'
North:- 9 feet wide road and building of Peddireddi Nageswararao - 36'
An extent of 289 sq. yards of with RCC building therein with doors, doorways, windows, roof, electrical fittings and all other affixtures thereof with all easement rights etc., therein.
(Schedule amended as per Orders in E.A.No.285/2015 dt.15-11-2024)

వేలం తేది: 11-08-2025
DHR Value :- 3,00,000/-
Amina Value:- 10,50,000/-

చింతపల్లి అజయ్ కుమార్
అడ్వకేట్, విద్యుత్‌నగర్
అమలాపురం
ది.26-07-2025 అమలాపురం,సెల్.9849864699

మహారాజశ్రీ XIవ అదనపు జిల్లా జడ్జి తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా.
I.A.17/2025
A.S.169/2024

బిట్వీన్ :
చింతలపాటి లక్ష్మీనరశింహ వెంకట సుబ్రహ్మణ్య పెద్దిరాజు మరియు ఇతరులు
...పిటీషనర్స్/అప్పిలెంట్స్
And
పచ్చమట్ల కమలాదేవి మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్

పిటీషనర్స్ దాఖలు చేసిన పిటిషన్

పై నెంబరు గల I.Aలో 14వ ప్రతివాది అయిన దంతులూరి సునీత, భర్త నవీన్ కుమార్, శ్రీరామ నివాస్, విద్యాలయ వారి వీధి, కాకినాడ అనువారు పైకోర్టులో ది.7-8-2025వ తేదీన ఉదయం 10.30 ని।లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు తెలియపర్చగలరు. లేనియెడల మీ పరోక్షమున పై నెంబరు గల I.A పిటీషన్ తీర్మానం చేయబడును.

ఆవుల జగన్మోహన్‌రావు
అడ్వకేట్, ఏలూరు,
తాడేపల్లిగూడెం ఏలూరు జిల్లా.
తేది.26-7-25 సెల్: 9490110566

మహారాజశ్రీ XIవ అదనపు జిల్లా జడ్జి తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా.
I.A.16/2025
A.S.169/2024

బిట్వీన్ :
చింతలపాటి లక్ష్మీనరశింహ వెంకట సుబ్రహ్మణ్య పెద్దిరాజు మరియు ఇతరులు
... అప్పిలెంట్స్
And
పచ్చమట్ల కమలాదేవి మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్

అప్పిలెంట్స్ దాఖలు చేసిన పబ్లికేషన్

పై నెంబరు గల కేసులో 14వ ప్రతివాది అయిన దంతులూరి సునీత, భర్త నవీన్ కుమార్, శ్రీరామ నివాస్, విద్యాలయ వారి వీధి, కాకినాడ అనువారు పైకోర్టులో ది.7-8-2025వ తేదీన ఉదయం 10.30 ని।లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు తెలియపర్చగలరు. లేనియెడల మీ పరోక్షమున పై నెంబరు గల పిటీషన్ తీర్మానం చేయబడును.

ఆవుల జగన్మోహన్‌రావు
అడ్వకేట్, ఏలూరు,
తాడేపల్లిగూడెం ఏలూరు జిల్లా.
తేది.26-7-25 సెల్: 9490110566

మహారాజశ్రీ XIవ అదనపు జిల్లా జడ్జి తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా.
I.A.18/2025
A.S.169/2025

బిట్వీన్ :
చింతలపాటి లక్ష్మీనరశింహ వెంకట సుబ్రహ్మణ్య పెద్దిరాజు మరియు ఇతరులు
... పిటీషనర్స్/అప్పిలెంట్స్
And
పచ్చమట్ల కమలాదేవి మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్

పిటీషనర్స్ దాఖలు చేసిన పిటీషన్

పై నెంబరు గల I.Aలో 14వ ప్రతివాది అయిన దంతులూరి సునీత, భర్త నవీన్ కుమార్, శ్రీరామ నివాస్, విద్యాలయ వారి వీధి, కాకినాడ అనువారు పైకోర్టులో ది.7-8-2025వ తేదీన ఉదయం 10.30 ని।లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు తెలియపర్చగలరు. లేనియెడల మీ పరోక్షమున పై నెంబరు గల I.A పిటీషన్ తీర్మానం చేయబడును.

ఆవుల జగన్మోహన్‌రావు
అడ్వకేట్, ఏలూరు,
తాడేపల్లిగూడెం ఏలూరు జిల్లా.
తేది.26-7-25 సెల్: 9490110566

MUNICIPAL CORPORATION, RAJAMAHENDRAVARAM
ENGINEERING SECTION
REQUEST FOR PROPOSAL **Dated: 23-07-2025**

Request for Proposal are invited for the following work from the eligible contractors only.

Sl.No.	RFP / NIT No.	Name of the work
1	33/MCR/RFP/ 2025-26	Design Development and Beautification of Various Parks & Open Spaces in Rajamahendravaram City(Package-2) 4th Call

RFP can be downloaded from e-procurement web site www.apeprocurement.gov.in in Service Sector from **Dt. 23-07-2025 at 10.00 P.M** on wards. Last date of time of receipt of RFP on or before **Dt. 07-08-2025 upto 2.30 PM.**

Sd/- **P.PRASANTHI,** *IAS,*
Commissioner (FAC)
Municipal Corporation, Rajamahendravaram

లింక్ దస్తావేజు పోయినది

Padala Naga Surya Prakash, S/o. పడాల నమశ్శివాయ, డో.నెం. 12-6-2/215, ప్లాట్ నెం. 401, స్వప్న విజయ శంకర్ సదన్, ప్రతిభ కాలేజ్ దగ్గర, వివేక్ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణలో నివసిస్తున్న నా యొక్క **ఒరిజినల్ లింక్ క్రయ దస్తావేజు 4375/1979, Dt. 15-7-1979, రాజమండ్రి** సబ్ రిజిష్టర్ ఆఫీస్‌లో రిజిష్టర్ కాబడిన దస్తావేజు **ది. 20-7-2025వ తేదీన** నారాయణపురం రాజమండ్రి నందు గల నా ఇంటి డో.నెం. 73-9-2/5బి నుండి ప్రకాష్‌నగర్ సెంటర్ నందు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా రాజమండ్రి ప్రకాష్‌నగర్ పార్కు వద్ద పడిపోయినది. ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది ఫోన్ నెంబరుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

PADALA NAGA SURYA PRAKASH
Cell: 8142499899

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.7/2021
O.S.No.163/2013

Between:-
మోపూరి దుర్గా ప్రసాద్ ...DHR
మరియు
కడలి వీరవెంకట సత్యనారాయణ S/o. (లేటు) నారాయణ, 10వ మైలు రాయి Opp. ఎలిమెంటరీ స్కూల్,ఠాణేలంకమొండి, ఠాణేలంక, ముమ్మిడివరంJ.C.J ...JDR

పై నెంబరు డిక్రి ప్రకారం, DHR వాద్ధి, JDR ప్రతివాది వల్ల రావలసిన డిక్రి బాకి మొత్తం రాబట్టు కొనుటకు JDR తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టు వారి ఎదుట **ది.11-08-2025** సం।రం తేదీని ఉదయం గం **10.30ని।లు** లగాయిత వేలం వేయబడును. కావున పాటదార్లు 1/4 వంతు ధరావత్తు సొమ్ముతో హాజరయి వేలం పాట పాడుకొన వచ్చును. అవసరమైన సంజాయిషి DHR అడ్వకేటు గారు ఆఫీసునందు తెలుసుకొనవలెను.

వేలం ఆస్తి వివరం

ఇదివరలో తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం B.R.అంబెద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మ